భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ఉప ముఖ్యమంత్రి, మంత్రి పెద్ది రెడ్డి

విశాలాంధ్ర - చిత్తూరు: దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటగా మన రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భావించడం జరిగిందని దీని ద్వారా వంద సంవత్సరాల క్రితం చేసిన సర్వే కార్యక్రమాలను సరిదిద్దుతూ రీ సర్వే కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించబడుతొందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే. నారాయణస్వామి, మంత్రి పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డిలు అన్నారు. జిల్లాలో మొదటి విడత రీ సర్వే పనులు పూర్తి అయిన గ్రామాలకు సంబంధించి జిల్లా స్థాయి కార్యక్రమం శుక్రవారం నగరంలోని అంబేద్కర్ భవన్లో జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపి రెడ్డప్ప, ఎం ఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు, పూతల పట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భావించి శాశ్వతంగా వారికి భూ హక్కులు కల్పించి సమస్యలు లేకుండా చేయాలని ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకో వడం జరిగిందని ఒక చరిత్ర సృష్టించే విధంగా ఈ కార్యక్రమం జరుగుతోందని అన్నారు. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లాలో మొదలుపెట్టిన వైయస్సార్ జగనన్న భూ రక్షా, భూహక్కు పథకం చిత్తూరు జిల్లాలో నిర్వహించుకోవడం ఆనందకరమన్నారు. చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 737 గ్రామాలకు రీ సర్వే కార్యక్రమంలో మొదటి దశ అయిన డ్రోన్ సర్వే పూర్తి అయిందని 134 గ్రామాలకు నేటి నుంచి హక్కు పత్రాలు ఇవ్వడం జరుగు తుందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ అభ్యంతరాలను క్షేత్ర స్థాయి లోనే పరిష్కరించడం జరుగుతోందన్నారు. మొదట జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం ద్వారా సాగు చేస్తున్న భూములకు ఉంటున్న ఇళ్లకు హక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని దీని ద్వారా ఆ భూములకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేకుండా చూడడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు భూహక్కు పత్రాలను అతిధులు అందజేశారు. రీ సర్వే కార్యక్రమంలో ప్రతిభను చూపిన సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎం రాజశేఖర్, జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ నెంబర్ విశ్వనాథం, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్లు ధనుంజయ రెడ్డి, రమ్య నగరపాలిక మేయర్ ఆముద, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ కనక ప్రసాద్, ఆర్డీవోలు శివయ్య, రామకృష్ణారెడ్డి, రేణుక, సృజన రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో డిసెంబర్ 21న 20 వేల గృహ ప్రవేశాలు జరగాలి

-తొండవాడ లే ఔట్ నిర్మాణాలు బాగున్నాయి : రాహుల్ పాండే

విశాలాంధ్ర- చంద్రగిరి: జిల్లాలోని వై.ఎస్.ఆర్. జగనన్న కాలనీలలో డిసెంబర్ 21 న కనీసం 20 వేల గృహ ప్రవేశాలు జరగాలని, ఇప్పటికీ ప్రారంభించని గృహాలు డిసెంబర్ 31 నాటికి పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాలని గృహ నిర్మాణ సంస్థ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే హౌసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక కార్యదర్శి సమీక్ష నిర్వహించి, చంద్రగిరి నియోజకవర్గం తొండవాడ లే ఔట్ నందు నిర్మాణాలలో ఉన్న గృహాలను, పూర్తి అయిన గృహాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ కేటగిరి- 3 లో నిర్మిస్తున్న గృహాలలో తప్పనిసరి నాణ్యత పాటించాలని ప్రభుత్వం నిర్దేశించిన మేరకు సిమెంట్, కమ్మి వంటివి వాడ కం జరగాలని అన్నారు. కేటగిరి - 3 లబ్ధిదారుల కొసం బ్యాంక్ రుణాలు, ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంక్ ఖాతాలు వంటి వాటిలో ఇబ్బందులుంటే తెలపాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా నిర్వ హించిన సమీక్షలో తిరుపతి మినహా అన్ని చోట్ల 60 శాతంకు పైగా పురోగతి ఉందని దీనివల్ల జిల్లా పురోగతిపై ప్రభావం చూపుతుందని అన్నారు. డిసెంబర్ 31 నాటికి జియో ట్యాగింగ్, గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరగడం లేదని సాంకేతిక కారణాలతో ఆగిన బిల్లులను డిసెంబర్ 10 నాటికి సరిదిద్ది ఖాతాలకు జమచేయను న్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గౌ.ముఖ్యమంత్రి 4 లక్షల గృహ ప్రవేశాలను డిసెంబర్ 21 న నిర్దేశించారని ఆ మేరకు మౌలిక వసతుల కల్పన జరగాలని సూచించారు. అనంతరం చంద్రగిరి నియోజకవర్గ లబ్ధిదారులకు మంజూరు చేసిన తొండవాడ లే ఔట్ గృహాల ను పరిశీలించారు. ఇప్పటికే గృహాలు నిర్మించుకుని నివాసం ఉన్న తాయమ్మ గృహాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేస్తూ నాణ్యత గల కాలనీగా ఉందని కితాబిచ్చారు.ఈ సమీక్షలో గృహ నిర్మాణ సంస్థ పి.డి. చంద్రశేఖర్ బాబు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొనగా తొండవాడ లే ఔట్ పర్యటనలో ఎంపిడిఓ వెంకట నారాయణ, హౌసింగ్ ఈ.ఈ. లు, ఎ.ఈ. లు, పాల్గొన్నారు.

అమ్మవారి పంచమితీర్థంకు సకల ఏర్పాట్లు

- భక్తులకు సేద తీరడానికి జర్మన్ షెడ్లు, ఆహారం,తాగునీరు, తేనీరు సరఫరా టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన పంచమితీర్థం కార్యక్రమం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి చెప్పారు.శుక్రవారం రాత్రి జరిగిన అమ్మవారి గరుడ వాహన సేవలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. నవంబరు 28వ తేదీ సోమవారం పంచమితీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సారెను తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికిసమర్పించడం జరుగుతుందన్నారు.అమ్మవారి బ్రహ్మో త్సవాలలో పంచమితీర్థం చాలా విశిష్టమైనదని అన్నారు.ఆ రోజు ఉదయం 11.40 గంటల నుండి 11.50గంటలమధ్యపుష్కరిణిలోపంచమితీర్థం చక్రస్నానం కార్యక్రమం నిర్వహిస్తార న్నారు.కరోనా తరువాత తొలిసారిగా ఈ బ్రహ్మోత్సవాలలో పంచమితీర్థంకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఇది వరకే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు.తిరుచానూరులోని అయ్యప్ప ఆలయం, జెడ్పి హైస్కూల్, పూడి రోడ్డు వద్ద భక్తుల విశ్రాంతి కోసం జర్మన్ షెడ్లు ఏర్పాటుచేశామని ఆయన తెలి పారు.ఈ ప్రాంతాల్లో భక్తులకు 27వ తేదీ రాత్రి నుంచే అన్నప్రసాదాలు, తాగునీరు, టి, కాఫీ అందు బాటులో ఉంచుతామన్నారు. భక్తులకు అవసరమైన తాత్కాలికమరుగుదొడ్లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు చైర్మన్ వివరించారు.జర్మన్ షెడ్ల నుంచే భక్తులు పుష్కరిణిలోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా క్యూల్కెన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు క్రమపద్ధతిలో పుష్కరిణిలోకి ప్రవేశించి పవిత్ర స్నానం ఆచరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తుల భద్రత కోసం 2500 మంది పోలీసు బలగాల తో పాటు, టీటీడీ విజిలెన్స్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. టీటీడీ సిబ్బంది తోపాటు దాదాపు 1000మంది శ్రీవారి సేవకులు భక్తులకు సేవలు అందిస్తారని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు. భక్తులందరూ ఓపికగా ఉండి అధికారులకు సహకరించి పుష్కరిణిలో పుణ్య స్నానం చేయాలని ఆయన కోరారు.

సారె ఊరేగింపు మార్గంలో అన్ని ఏర్పాట్లు చక్కగా చేయండి

- కమిషనర్ అనుపమ

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ పద్మావతి అమ్మవారికి తిరుమల నుండి తీసుకువచ్చే సారె ఊరేగింపు మార్గంలో పారిశుద్ధ్యం, తదితర ఏర్పాట్లు చక్కగా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి ఇంజినీరింగ్, పారిశుధ్య అధికారులను ఆదేశించారు. పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పంచమీతీర్థం రోజున తిరుమల శ్రీవారి నుండి అమ్మవారికి సారె తీసుకురానున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో సారె ఊరేగింపు జరగనున్న మార్గంలోని అలిపిరి, వివేకానంద కూడలి, కోమలమ్మ సత్రం, చిన్నబజారు వీధి, పూలవీధి, ఉత్తర మాడావీధి, బండ్లవీధి, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, సుబ్బలక్ష్మి కూడలి, రామానుజ కూడలి, లక్ష్మీపురం కూడలి తదితర ప్రాంతాల్లో పారిశుధ్య, రోడ్డు పనులను అధికారులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పంచమీతీర్థం రోజున సారె ఊరేగింపు జరిగే మార్గాల్లో రోడ్డు లో ఎటువంటి గుంతలు లేకుండా పూడ్చి తారు రోడ్డు వేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎక్కడా చెత్త చెదారం లేకుండా తగుచర్యలు తీసుకోవాలని ఆరోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. సారెతో పాటు వచ్చే భక్తులకు, అధికారులకు, సిబ్బందికి ఎవ్వరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డి.ఈ. లు దేవిక, గోమతి, రవీంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

మైనర్లు వాహనము నడుపుట చట్టరిత్యా నేరం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుపతి నగరంలో ట్రాఫిక్ నిభందనలపై స్పెషల్ డ్రైవ్ లు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.రోడ్డు ప్రమాధాలను నివారించడమే ముఖ్య ఉద్దేశంగా నగరంలోని పలు ప్రాంతాల యందు ట్రాఫిక్ నియమ నిభందనలపై అవగాహన కార్యక్రమంతో పాటు స్పెషల్ డ్రైవ్ లు కుడా నిర్వహించడం జరిగింది.ఎక్కువ భాగం మైనర్లె వాహనాలు నడుపుట గుర్తించడం జరిగింది వీటిని కట్టడి చేయాలనే ఉద్దేశంతో పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన కల్పించాలనే ఈరోజు ట్రాఫిక్ డిఎస్పి కాటమరాజు సిఐ భాస్కర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి సెల్ఫోన్ డ్రైవింగ్, విశౌట్ లైసెన్స్, మరియు మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం వలన మీ విలువైనప్రాణాలతోపాటు, ఎదుటివారి ప్రాణాలకు కూడా హాని కలుగుతుందనీ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్పి కాటమరాజు, ట్రాఫిక్ సిఐ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్లకుపడ్డ గుంతలుపూడ్చలేని అసమర్థ ప్రభుత్వం రాష్ట్రంలోవుంది

గ్రామాలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదు

సమస్యలు పరిష్కరించాల్సిన మంత్రి స్టేజ్ లెక్కి తైతక్కలాడుతూ నగరి పరువు తీస్తోంది:భాను ప్రకాష్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగర నియోజకవర్గంలో తెలుగుదేశం ప్రభుత్వం లో వేసిన రోడ్లు, వీధుల్లో ఎల్ ఇడి బల్బులు తప్ప వాటికి మరమ్మత్తులు చేయలేని దద్దమ్మ వైసీపీ ప్రభుత్వం అని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ గారు విమర్శించారు.నగరి నియోజ కవర్గం విజయపురం మండలం జంబాడ, పాతార్కాడ్ పంచాయతీ లలో మీ కోసం-మీతెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా గాలి భాను ప్రకాష్ ఇంటింటికీ వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు గుంతలు ఏర్పడి అధ్వాన్నంగా ఉన్న జంబాడ నుండి పాతార్కాడ్ వెళ్ళే మెయిన్ రోడ్డు దుస్థితిని పరిశీలించారు వైసీపీ పాలనలో రోడ్లకు ఏర్పడిన గుంతలు పూడ్చలేని పరిస్థితి ఏర్పడిందని,,మంత్రి కు ప్రజా సమస్యలు కనబడవని,మంత్రి స్థాయిలో డ్యాన్స్ లు వేసుకుంటూ నగరి పరువు తోస్తోందని పేర్కొన్నారు నగరి లో ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయని అభివృద్ధి శూన్యం అని,సమస్యలు పరిష్కరించాల్సిన మంత్రి ఎక్కడ అని విమర్శించారు.

వినాయకుని సేవలో కర్ణాటక రాష్ట్ర మంత్రివర్యులు

విశాలాంధ్ర - ఐరాల: స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్ర మంత్రివర్యులు అరవి ంద్ లింబావాలి (అటవీ శాఖ మరియు కర్ణాటక కల్చరల్) కుటుంబ సమేతంగా కాణిపాకం విచ్చేశారు. వారిని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్. బాబు, ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, కార్యనిర్వ హణా ధికారి వెంకటేశు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం బోర్డు సభ్యులు గోపి, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, స్థానిక నాయకులు మరియు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర - ఐరాల: స్వయంభు వరసిద్ధి అమరావతి విజయవాడ పోలా భాస్కర్ ఐఏఎస్ మరియు శ్రీశైలం ఈవో లవన్న కుటుంబ సభ్యులు కానిపాకం విచ్చేశారు. వీరిని ఆలయ చైర్మన్ ఏ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు శ్రీనివాస్ మరియు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం దేవస్థానం కాటేజీ నిర్మాణానికి 6,50,000 రూపాయలు విరాళం

విశాలాంధ్ర - ఐరాల: స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు నూతనంగా నిర్మిస్తున్న కాటేజీ నిర్మాణానికి హైదరాబాదు వాస్తవ్యులు రామ భద్ర కుటుంబ సభ్యులు 6,50,000 రూపా యలు డిడి రూపంలో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి దగ్గర అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్య వేక్షకులు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి తోటల పెంపకం పై ఉద్యాన వన సస్య రక్షణ సదస్సు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : కొబ్బరితోటల పెంపకం పై ఉద్యాన వన సదస్సు కార్యక్రమం శు క్రవారం ఉద్యాన అధికారి డా,,డి మధు సూధన రెడ్డి, మరియుప్రొఫెసర్ హెడ్ కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ డా,,రామయ్య ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి మండలం లోని దేవదొడ్డి గ్రామం లో జరిగింది. ఈ సందర్భంగా కొబ్బరి తోటలను పరిశీలించారు , కొబ్బరి తోటల్లో తెల్ల దోమ మరియు నల్ల ముట్టే పురుగు ఉదృతి ఎక్కువగా ఉందని , వాటి నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు పై రైతులకు అవగాహన కల్పించారు .కొబ్బరి లో తెల్ల దోమ నివారణ చర్యలు: జిల్లాలో పడమటి మండలాలలో కొబ్బరి చెట్లు గట్ల వెంబడి ఎక్కువగానూ, తోటలుగా తక్కువ విస్తీర్ణం లోనూ సాగులో ఉంది ఇటీవల కాలంలో శాంతిపురం,వికోట,కుప్పం,బైరెడ్డిపల్లి మండ లాలలో అక్కడక్కడ కొబ్బరి చెట్లలో క్రింది ఆకులు ఎండి పోయినట్లు నల్లగా మారి కనిపిస్తున్నాయి. కొబ్బరి చెట్లు పై బ్లాక్ హెడెడ్ కాటర్పిల్లర్ మరియు తెల్ల దోమ ఆశించడం వల్ల చెట్లు ఈ విధంగా ఆకులు నల్లగా మారుతున్నాయి .నల్ల ముట్టె పురుగులు అనే చీడ పురుగులు ఆకుల క్రింద ఆకుపచ్చ పదార్థాన్ని గోకి తింటూ , ఆకుల క్రింద నే గూళ్ళు చేసుకొని అక్కడే, వృద్ధి చెందుతాయి. ఫలితంగా ఆకులు గోధుమ రంగు మారి ఎండిపోతాయి . చెట్లపై క్రింది ఆకులు అన్ని ఎండి పోయినట్లు కనిపిస్తాయి నివారణ:చెట్టు మొదలు వద్ద త్రవ్వి ,లేత వెర్లలో ఒక వేరును ఎన్నిక చేసుకొని చివర కత్తిరించాలి . చిన్న పాలిథిన్ సంచిలో 10/మి.లీ మోనో క్రోటో ఫాస్ o10 /మి.లీ నీరు కలిపిన ద్రావణం తీసుకొని వేరు చివరి భాగం సంచిలోని ద్రావణం క్రింది వరకు వుండేలా పెట్టి, పైన దారం తో కట్టాలి. మరుసటి రోజున గమనిస్తే సంచిలోని ద్రావణం మొత్తం చెట్టు గ్రహించినట్లు ధృవీకరించుకోవచ్చు. చెట్టు గ్రహించిన మందు ప్రభావం వల్ల చెట్ల అకు క్రింద ఉన్న పురుగులు చనిపోతాయి . వేరు ద్వారా మందు కట్టిన తర్వాత 40 రోజుల వరకు చెట్టు పైన ఉన్న కాయలు త్రాగడానికి ఉపయోగించకూడదు.తెల్ల దోమ: చిన్నని రెక్కల పురుగులు తెల్లగా ఉండి ఆకుల క్రింద, పైన గుంపులు, గుంపులు గా చేరి రసం పీల్చుకుని వృద్ధి చెందుతూ, ఆకుల పై వలయాకారంలో వందల కొద్ది గుడ్లు పెడతాయి.అవి విసర్జించిన తేనె లాంటి పదార్థం ఆకుల పై పడడం వలన నల్లని మసి తెగులు వ్యాప్తి చెంది, ఆకులన్నీ నల్లగా మారి పోతాయి. కిరణ జన్య సంయోగ క్రియ జరగకపోవడం వల్ల , పెరుగుదల మంద గించి, దిగుబడి తగ్గిపోతుంది. నివారణ:తెల్ల దోమ నివారణ కు 10000 పి. పి. ఎం వేప నూనె ,1 మి. లీ, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి, లేదా 2 మి. లీ డైమి తోయేట్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి..ఆకుల పైన ఉన్న నల్లని మసి పొరను తొలగించడానికి లీటర్ నీటికి 20గ్రా గంజి పొడిని కలిపి ఎండ బాగ ఉన్న సమయంలో పిచికారీ చేస్తే , మసి గంజి ద్రావణం తో కలిసి ఎండీపోయి పొలుసు, పొలుసులు గా రాలిపోతుంది.

మహిళలపై హింసను అరికట్టాలి

విశాలాంధ్ర - పాకాల : మహిళలపై హింసను అరికట్టాలని పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాల యం వద్ద మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యా లయం ఎదుట మానవ హారం ఏర్పాటు చేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి పద్మజా రెడ్డి మాట్లా డుతూ స్త్రీలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తిం చాలన్నారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. లింగ వివక్షత నిర్మూలించాలని, మహిళలపైలై ంగిక వేధింపులు , అత్యాచారాలు, బాలికల అక్రమ రవాణాను అరికట్టాలన్నారు .మహిళా చట్టాలు పటిష్టం గా అమలు చేయాలని , స్త్రీలపై అత్యాచారం కేసులను ద్వారా ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా పరిష్కరించి బాధితులకు సత్వ ర న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పీపీ లోకనాథం, ఏపిఎం కోమలాదేవి సీసీలు వెంకట ముని, రెడ్డప్పరెడ్డి, కవిత , మునిలక్ష్మి ,సుబ్రహ్మణ్యం మండల మహిళా సమాఖ్య నాయకురాళ్ళు, ,సంఘమిత్రలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే భాషా నైపుణ్యం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: విద్యార్థి దశ నుంచే విద్యార్థులు బాషా నైపుణ్యం పెంపొం దించుకోవాలని ఎంఈఓ సిద్ధరా మయ్య అన్నారు. పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తిరుపతి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన ,వకృత్వ పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు చలపతి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తామని అన్నారు. పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు .ఈ కార్యక్రమంలో హెచ్ఎం సూర్యనారాయణ, రోటరీ క్లబ్ సభ్యులు లక్ష్మీపతి, రెడ్డప్ప రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామికి మార్గశిర మాస పూజలు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆల యంలో మార్గశిర మాసం శుక్రవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వ హించి ప్రత్యేకంగా అలంకరించారు .అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు .ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమార్ ఆచార్యులు పూజా కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభరీతిలో బోధించాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభరీతిలో బోధించాలని జిల్లా టిఎఆర్ఎల్ కోఆర్డినేటర్ లోకనాథం అన్నారు. టి ఎ ఆర్ ఎల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోఆర్డినేటర్ పులిచెర్ల మండలం చల్లా వారి పల్లె, చెన్నుపాటివారిపల్లె పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యం, ఉపాధ్యాయుల బోధన పాఠ్యాంశాలపై అవగాహన తదితర వాటిని ఆయన పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిద్ధరామయ్య, హెచ్ఎంలు ఈశ్వర ప్రసాద్, సుధాకర్,సీఆర్పీలు మునీర్ అహ్మద్, అస్రఫ్ అలీ పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ చేసిన ఆర్డీవో

విశాలాంధ్ర - పాలసముద్రం: మండలంలోని ఆముదాల సచివాలయాన్ని శుక్రవారం నాడు నగిరి ఆర్డీవో సుజన ఆకస్మిక తనిఖీ చేశారు ఈ తనిఖీల్లో భాగంగా సచివాలయంలోని రికార్డు లను పరిశీ లించారు తర్వాత ఆమె మాట్లాడుతూ ప్రతి సచివా లయ ఉద్యోగి సమయానికి సచివాల యాలకు రావాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు అదేవిధంగా భూ సమస్యలు వీలైనంతవరకు సచివాలయ పరిధిలోనే పరిష్కరించాలన్నారు భూ సర్వే చాలా పకడ్బందీగా చేయాలని ఏ రైతుకు అన్యాయం జరగకూడదని అన్నారు తరువాత జగనన్న ఇళ్ల పట్టాలు పాస్ బుక్ క్లైమ్ లు పరిశీలించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబు విఆర్ఓ రమేష్ నాయుడు సర్వేర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గౌడసంఘం జిల్లావర్కింగ్ ప్రెసిడెంటుగా తిరుకాల మల్లిఖార్జున్‌గౌడ్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: గౌడ సంఘం తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా శ్రీకాళహస్తికి చెం దిన తిరుకాల మల్లిఖార్జున్ గౌడ్ ను నియిమించారు. ఈ మేరకు తిరుపతి గౌడసంఘం అధ్య క్షుడు యార్లపల్లి గోపిగౌడ్ శుక్రవారం నియామక పత్రాన్ని మల్లిఖార్జున గౌడ్ కు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల చెంగయ్య గౌడ్, ఉమ్మడి రాష్ట్రం కార్యదర్శి తిరుకాల చిరంజీవి గౌడ్, జిల్లా నాయకులు గాలేటి చిరంజీవి గౌడ్ ,పచ్చారి వివేక్ గౌడ్, బొడ్డు జయచంద్రా గౌడ్, యవసేన నాయకులు తిరకాల మునిశేఖర్ గౌడ్, శ్రీకాళ హస్తి గౌడ సంఘీయులు మాకాల వసంత రావు, కొళత్తూరు పార్థసారథి గౌడ్, తిరుకాల లోక నాథం గౌడ్, తిరుకాల వెంకటేష్ గౌడ్, పచ్చారి గిరిగౌడ్ తోయజాక్షులు, నాథముని గౌడ్, తిరు కాల మునిరాజ గౌడ్, షణ్ముగం గౌడ్, ముని సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాలుకు 'బాల సాహితీ మిత్ర ' పురస్కారం

విశాలాంధ్ర -తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పెన్నలపాడు పాఠశాలకు చెందిన ఉపాధ్యా యులు, కవి, రచయిత, మిమిక్రీ కళాకారులు కయ్యూరు బాలసుబ్రమణ్యంకు తిరుపతిలోని వే ఫౌండేషన్‌వారు శుక్రవారం బాల సాహితీ మిత్ర పురస్కారం ప్రదానం చేశారు. బాలు బాలసా హిత్యం సంబంధించి అనేక కవితలు, గేయాలు,పుస్తకాలు రాసి బాల సాహిత్యంకు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ఇస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు పైడి అంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాథ్, నారాయణ, దేవరాజులు, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల బాలుని పలువురు అభినందించారు.

వైభవంగా ఇరుముడి పూజ

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కురవ పల్లెలో శుక్రవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజను వైభవంగా నిర్వహించారు. గ్రామంలో 60 మంది అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలై బయలుదేరుతున్న సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు స్వామి వారికి పూజలు నిర్వహించి ఇరుముడులు కట్టారు. స్వామియే శరణమయ్యప్ప...అని అయ్యప్ప స్వామిని స్మరించుకుంటూ శబరిమలై కి బయలుదేరారు.

శ్రీసిటీ ఐమాప్‌పరిశ్రమచే 14 లక్షలతో ఐటిఐ భవన మరమ్మత్తులు

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతోశ్రీసిటీలోని ఇండియా మెటల్ వన్ స్టీల్ ప్లేట్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐమాప్) పరిశ్రమ వితరణతో మరమ్మత్తులు చేపట్టినతడ ఐటిఐ భవనాన్ని ఐమాప్ మేనేజింగ్ డైరెక్టర్ టయిజో ఇవామి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. గతంలో ఈ కళాశాల ఆవరణలో నిరుపయో గంగా వున్ననాలుగు గదుల భవనాన్ని (వెల్డింగ్‌గదితో సహా)తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 14 లక్షల రూపాయల వెచ్చించి అత్యంత అధునాతన భవనంగాతీర్చిదిద్దారు. తరగతి గదుల్లోఫర్నిచర్, ఇతర ల్యాబ్ పరికరాలనుకూడా మర మ్మతులు చేయించి ఉపయోగంలోకి తీసుకొచ్చారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐమాప్ ప్రతిని ధులు, ఉద్యోగులు,శ్రీసిటీవైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్, తడ ఐటిఐ అధ్యాపక బృందం, శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగాఇవామి మాట్లాడుతూ శ్రీసిటీ పరిసర ప్రాంతా ల్లోనిప్రభుత్వపాఠశాలలు, ఇతర విద్యా సంస్థలమౌళికసదుపాయాలను మెరుగుపర్చడానికి ఐమాప్ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుం దన్నారు. శ్రీసిటీ ప్రత్యేక చొరవకుపరిశ్రమల చురుకైన భాగస్వా మ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌళికసదుపాయాలు చాలా వరకు మెరుగు పడ్డాయన్నారు .గత 12 సంవత్సరాలుగా నిరంతర ప్రక్రియగావిద్యా సంస్థల మౌళికవసతు లతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామన్నఆయన, ముమ్మందు కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడ తామని తెలిపారు.కాగా, శ్రీసిటీ ప్రాంతంలో పలు ప్రభుత్వ పాఠశాలల లోతరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర వసతుల కల్పనకు ఐమాప్ సంస్థ తమ సీఎస్సార్ కార్యక్రమాల్లో భాగంగా గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో 77 లక్షలకు పైగా ఖర్చు చేసింది.

అంతరాష్ట్ర దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : వివిధ ప్రాంతాల్లో పలు నేరాలుకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 56 గ్రాముల బంగారు నగలు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు క్రైమ్ ఎస్పీ విమల కుమారి తెలిపారు. స్థానిక క్రైమ్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వెస్ట్ డిఎస్పి నర్సప్ప ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి-అలిపిరి మెయిన్ రోడ్డు, ఐఎస్ కాలేజ్ సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు నిర్వహించారు. యం.ఆర్ పల్లి సి.ఐ సురేంద్ర రెడ్డికి వచ్చిన అనుమానస్పద వ్యక్తులను తనిఖీలు చేపట్టారు. పోలీసులు చూసి పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారు తిరుపతి సంజయ్ నగర్ చెందిన పులి నరేష్(42), అశోక్ నగర్ కు చెందిన సుంకర(44)గా గుర్తించారు. వారు చెడు వ్యసనాలకు అలవాటుపడి, అందుకు దొంగతనాలు చేసి ఇదివరకే పలు మార్లు తిరుచానూరు, పుత్తూరు, నగిరి, కోడూరు, చంద్రగిరి, వెదురు కుప్పం, శ్రీకాళహస్తి పోలీస్ వారు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. మరల వాళ్ళ జల్సాలకు డబ్బులు కోసం ఇళ్లలో దొంగతనాలు చెయ్యాలని నిర్ణయించుకొని, ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్, రేణిగుంట పోలీస్ స్టేషన్, ఎస్వీయూ క్యాంపస్, అలిపిరి పోలీస్ స్టేషన్, గాజులమండ్యం పోలీస్ స్టేషన్, రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్, ఈస్ట్ పోలీస్ స్టేషన్, తిరుపతి, పుతురు పోలీస్ స్టేషన్ పరిధి లో ఇల్లు దొంగతనాలు చేసిన ట్లు అంగీకరిం చారన్నారు. వారి వద్ద నుండి 506 గ్రాముల బంగారు నగలు, 5.057 కిలోల వెండి వస్తువులు, 3 టివిలు 2 గ్యాస్ సిలిండర్లు, కాపర్ బౌల్, హెూమ్ థియేటర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలి పారు. నిందితులను అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసులను ఆమె అభినందించారు. ఈ సమావేశంలో డిఎస్పీలు సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

సంక్షేమ హాస్టల్లో పోరుబాట

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టిఎన్ఎస్ఎఫ్ తలపెట్టిన సంక్షేమ హాస్టల్లో పోరుబాట కార్యక్రమంలో భాగంగా పలమనేరు పట్టణం లోని స్థానిక వెనుకబడిన తరగతులకు సంబంధించి బీసీ హాస్టల్ ను టిఎన్ఎస్ఎఫ్ నాయ కులు హాస్టల్ ను పరిశీలించి హాస్టల్లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని క్షేత్రస్థాయిలో హాస్టల్ సమస్యల ను పరిక్షిస్తామని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బి సి సంక్షేమానికి హాస్టల్లకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పథం లో ముందుకు వెళ్లేవి నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ హాస్టల్స్ ను పట్టిం చుకునే నాథుడే కరువయ్యారు.జగనన్న వసతి దీవెన పథకం ద్వారా సంక్షేమ హాస్టల్లో ఉన్నటు వంటి బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు కనీస అవసరాలు ఆహార విషయంలో నిర్లక్ష్యం త్రాగునీరు టాయిలెట్ సరిగ్గా లేకపోవడం హాస్టల్లో భోజనం విషయంలో అవకతవకలు పెండింగ్లో ఉన్న 27 కోట్లు బకాయిలు చెల్లించకపోవడం లైబ్రరీ వరండా రాష్ట్ర ప్రభుత్వం మార్పు అనే తీసుకొని రావాలని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలమనేరు టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మురళి టిఎన్ఎస్ఎఫ్ పలమనేరు పట్టణ అధ్యక్షుడు నదీమ్, మోహన్,తదితరులు పాల్గొన్నారు.

తహశీల్ధార్‌గా బాధ్యతలు చేపట్టిన సీతారామన్

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు మండల తాహశీల్దార్‌గా శుక్రవారం రోజున సీతారామన్ బాధ్యతలు చేపట్టడం జరిగింది ఆయన వీకోట నుండి బదిలీపై పుంగనూరు కు రావడం జరిగిందని తెలియజేశారు ఈ సం దర్భంగా తాసిల్దార్ సీతారామన్ మాట్లాడు తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తామని మరిముఖ్యంగా రైతుల భూ సమస్యలు ఏమున్నాఎలాంటి వివక్ష లేకుండా పరిష్కరిస్తామని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టినభూసర్వేవేగవంతంచేయాలని సర్వేర్లకు వీఆర్వోలకు సూచించడం జరిగింది రెవెన్యూ అధికారులు సిబ్బంది ఆయనకు స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించడం జరిగింది.

కాఫీ పొడి సూక్ష్మ చిత్ర కళాకారుడు చిరంజీవికి సన్మానం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా సర్పంచ్ కె.రామ చంద్ర రెడ్డి సహకారంతో సూక్ష్మ కళాకారుడు చిరంజీవి రూపొందించిన కాఫీ పొడి అమ్మవారి చిత్రం భక్తులను ఆకట్టుకుంటోంది.9 కిలోల కాఫీ పౌడర్ ను ఉపయోగించి సుమారు 40 అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో ఈచిత్రాన్ని తీర్చిదిద్దారు.బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న ప్రైవేట్ కళ్యాణ మండపం వద్ద ఈ చిత్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చిత్రాన్ని తయారుచేసిన కళాకారుడు చిరంజీవిని సర్పంచ్ కె.రామచంద్ర రెడ్డి సన్మానించారు.

డాక్టర్ భరత్ గోల్డ్ మెడల్ సాధించినందుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : తిరుపతి నగరంలోని ప్రముఖ వైద్యులు మె డి కో మల్టీ స్పెషాలిటీ,డాక్టర్ భరత్ డి. ఎన్.బి గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినందుకు హాస్పిటల్ డైరెక్టర్లు నూక తోటి రాజేష్, భాను ప్రకాష్ రెడ్డి. మెడుగో హాస్పిటల్ ఎండి డాక్టర్ సజిత్ మేడిపల్లి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి లు శుక్రవారం ఘనంగా సన్మానించిపుష్పగుచ్ఛంఅందించిఅభినందించారు. ఈకార్యక్రమంలోహాస్పిటల్సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన మోడీపై ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ విజయవంతం

- శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేయడంతో విసిగిపోయిన నిరుద్యోగులు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర దగ్గర చేపట్టిన లాంగ్ మార్చ్ విజయవంతం అయ్యిందని శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చి 8 ఏళ్ల గడుస్తున్నా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాను అన్న మోడీ మాట తప్పి నిరుద్యోగులను నిలువునా మోసం చేయడం మంచిది కాదన్నారు. నరేంద్ర మోడీ అరాచక పాలనపై సమర శంఖం పూరించడానిక ఏఐవై ఎఫ్ నిరుద్యోగ యువకులందరూ మోడీపై తాడోపేడో తేల్చుకోవడానికి చేపట్టిన పార్లమెంట్ మార్చ్ విజయవంతం అయ్యిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా మోసం చేయడం మోడీకి తగదు అన్నారు. 26న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నా జయప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మహేష్, తరుణ్ కుమార్, మల్లికార్జున, నాగరాజు, శ్రీనివాసులు, పూర్ణ. పాల్గొన్నారు.

గోవులకు అత్యవసర చికిత్స : ఛైర్మన్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : చర్మవ్యాధి బారిన గోశాలలోని గోవులకు శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అత్యవసర చికిత్స చేయించారు. శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోనీ గోశాలలోని మరికొన్ని గోవులు ముదురు చర్మవ్యాధి బారిన పడి అస్వస్థకు గురయ్యాయి. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వెనువెంటనే పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీకాంత్ ను సంప్రదించి ఉమ్మడి చిత్తూరు జిల్లా పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి. పద్మావతి అధికారిని రప్పించారు. డాక్టర్ల నేతృత్వంలో గోవులకు అత్యవసర చికిత్సలు అందించి, టీకాలు వేశారు. అలాగే కోలుకోవడానికి ప్రత్యేక పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టారు. గోశాల్లో ఉన్న ఇతర గోవులకు వ్యాధి వ్యాపించకుండా తగు చర్యలు చేపట్టారు. టిటిడి గోశాల నిర్వహణ పద్ధతులు తెలుసుకునే విధంగా గోశాల ఇంచార్జ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పనిచేసే 20 మంది సిబ్బందిని అక్కడ ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి దేవస్థానం ఛైర్మన్ ఆదేశాలతో పంపించారు. గోశాలను సమర్థవంతంగా నిర్వహించేలా ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు చర్యలు చేపట్టారు. గోశాల్లోని గోవులను రైతులకు ఇచ్చే పథకం కింద దరఖాస్తు చేసుకున్న 251 మంది రైతుల అప్లికేషన్ పరిశీలించి, వెంటనే గోవులను రైతులకు ఇచ్చేలా ఆదేశాలు ఇచ్చారు. గోవులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంరక్షణ చర్యలు అప్రమత్తంగా నిర్వహించేలా ఛైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోశాల సిబ్బంది, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేటల్ ఫారం వద్ద వాహనాల తనిఖీ

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణ సమీపంలోని కేటల్ ఫారం వద్ద వాహనాలను పలమనేరు అర్బన్ ఎస్సై నాగరాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ... ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లైసెన్స్ లేనివారికి జరిమానా విధించారు. వాహనాలు నడిపేవారు తప్పక నిబంధనలు పాటించాలన్నారు.రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు.

లింగ వివక్షతకు ముగింపు పలుకుదాం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి రూరల్: లింగ వివక్షతకు ముగింపు పలుకుదామని పలువురు పిలుపునిచ్చారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, లీగల్ సర్వీసు అథారిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాళహస్తి మండలం తొండమనాడులో లింగ వివక్షకు వ్యతిరేకంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు మాట్లాడుతూ... పురుషులకు సమానంగా మహిళలను చూడాలన్నారు. నేడు సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మునెయ్య, సీసీలు శ్రీనివాసులు, లక్ష్మయ్య, మాధవయ్య, రజనీకాంత్, ఏహెచ్ఎం శ్రీనివాసులు, సంస్థ అధికారులు మరియు తొండమనాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,అధ్యాపకులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘ సభ్యులు, విద్యార్థులు, న్యాయవాది అరుణ్, పారా లీగల్ వలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

పిఎఫ్ రుణాల మంజూరులో జాప్యంనివారించండి : ఎస్టియు

విశాలాంధ్ర - చిత్తూరు: పిఎఫ్ రుణాల మంజూరులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం, (ఎస్ టి యు) డిమాండ్ చేసింది. శుక్రవారం ఎస్ టి యు ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకత్వం, వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రమైన చిత్తూరులో పలు కార్యాలయాలు సందర్శించింది. ఇందులో భాగంగా జడ్ పి కార్యాలయంలో ఛైర్మెన్ శ్రీనివాసులతో నాయకత్వం సమావేశమై, వివిధ అంశాలపై చర్చించింది. ఈ సందర్భంగా ఛైర్మెన్ దృష్టికి ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ వివిధ సమస్యలను విన్నవించారు. ఉద్యోగ ఉపాధ్యాయులు, నెల నెల జీతాల నుంచి పొదుపు చేసుకున్న భవిష్యనిధి ఖాతాల నుంచి రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకుంటే, నెలల తరబడి తీవ్ర జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదవి విరమణ చెందిన వారి తుది మొత్తాలు సకాలంలో అందక సీనియర్ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిఎఫ్ స్లిప్పులు ఆన్లైన్లో ఉంచకపోవడం వల్ల ఎవరి ఖాతాలో ఎంత సొమ్ము ఉందో తెలుసుకోలేకపోతున్నారని, రుణాలకు దరఖాస్తులు చేసుకోలేకపోతున్నారని వివరించారు. అకాల మరణం పొందిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించడంలో అసాధారణ జాప్యం జరుగుతుండడం వల్ల సంబంధిత కుటుంబాలు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నాయని తెలిపారు. పాఠశాలల స్థలాలను సర్వే చేయించి రికార్డులు పాఠశాలలకు అప్పజెప్పేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు స్పందిస్తూ తప్పనిసరిగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కారుణ్య నియామకాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు .పాఠశాలల స్థలాల పరిరక్షణకు ఇదివరకే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. పీఎఫ్ రుణాల మంజూ రులో జాప్యాన్ని నివారించడానికి ఉన్నతాధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవరాజులు రెడ్డి, మోహన్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి, రాష్ట్ర నాయకులు పురుషోత్తం, కృష్ణా రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఐకుట్టి కన్నయ్య, హమీద్ బాషా,మదన్ మోహన్ రెడ్డి, డివిజన్ కన్వీనర్లు వేణుగోపాల్ రెడ్డి, బిక్కా మురళి ,వేణుగోపాల్,లింగమూర్తి, పాల్గొన్నారు.

బానిస సంకెళ్లు తెంచడమే జగనన్న ధ్యాయం

విశాలాంధ్ర - ఎస్ఆర్ పురం: రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరములు కావస్తున్న కొన్ని ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ వెనుకబడిన వర్గాలు ఇప్పటికీ బానిస సంకెళ్లతో జీవిస్తున్నారని వారి బ్రతుకుల్లో వెలుగు నింపుకోవడమే ధ్యాయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. శ్రీరంగరాజపురం మండలం పద్మాపురం గ్రామంలోగడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో పద్మాపురం దళితవాడ కొంతమంది అగ్ర కులస్తుల వద్ద బానిస బ్రతుకు తో ,కూలి పనులు చేసుకుంటూ , అభివృద్ధికి నోచుకోకుండా జీవిస్తున్నారని, ఈ గ్రామంలో ప్రజలకు నివసించడానికి సెంటు స్థలం లేకుండా అగ్రి కులస్తుల దయాదాక్షణముతో జీవిస్తున్నారన్నారు. పద్మాపూరం గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల పొలంతో పాటు ఇంటి స్థలం మంజూరు చేయాలని, వ్యవసాయం చేసుకొనుటకు వైయస్సార్ జలకల ద్వారా ఉచితంగా బోరు వేసి వెంటనే కరెంట్ సర్వీస్ పునరుదించాలని అధికారులకు ఆదేశించారు. చంద్రబాబు నాయుడుకి ఎస్సీ ఎస్టీలను ఎన్నికల సమయానికి గుర్తిస్తారని, ఎన్నికలు అయిన వెంటనే ఎస్సీ ఎస్టీ వెనుకబడిగా వర్గాలను పూర్తిగా విస్మరించి తన అనుచరులు అభివృద్ధికి కృషి చేశారే తప్ప ఏనాడు పేద ప్రజల బతుకులు దానికి ప్రయత్నం చేయలేదన్నారు, జగనన్న పేదల పక్షపాతని వారి అభివృద్ధి కోసం ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క అర్హులకు భూ పంపిణీ ద్వారా పట్టా మంజూరు చేయుటకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడు ఎల్లో మీడియా నిరంతరం సంక్షేమ పథకాలు అడ్డుకోవడమే ద్యేయంగా పనిచేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వీరందరూ జగనన్న గాలికి కొట్టుకుపోవడం ఖాయమన్నారు.

సర్వభూపాల వాహనసేవలో ఎమ్మెల్యే చెవిరెడ్డి



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల లో భాగంగా శుక్రవారం జరిగిన సర్వ భూపాల వాహన సేవకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. సర్వ భూపాల వాహనంపై వెన్న కృష్ణుని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవతా రూపాలతో కళాకారులు కనువిందు చేస్తుండగా భక్తుల గోవింద నామస్మరణల మధ్య అమ్మవారి సర్వ భూపాల వాహనం కన్నుల పండువుగా సాగింది. అమ్మవారి వాహన సేవలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులతో పాటు జేఈవో వీరబ్రహ్మం, ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుప్రజలు పాల్గొన్నారు. అమ్మవారికి హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

గణేష్ అదృశ్యంపై ఎమ్మెల్యే ఫ్యామిలీ పూర్తిబాధ్యత వహించాలి

ఛైర్మన్ కేతమ్ రౌడీ పాలకమండలిపై చర్యలు తీసుకోవాలి -టౌన్ బ్యాంక్‌మాజీఛైర్మన్‌పులిగోరు మురళి

విశాలాంధ్ర - తిరుపతి : పాలక పార్టీ వైకాపా రౌడీ నాయకులతో ఓ పానల్ ను సిద్ధం చేసి. రిగ్గింగు , దొంగ ఓట్లతో తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ను స్థానిక ఎమ్మెల్యే అస్తగతం చేసుకున్నాడని ,ఆ బ్యాంకు మాజీ ఛైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి ఆరోపణలు గుప్పించారు. ప్రెస్క్లబ్లో శుక్రవారం మీడియా ముందు తెలుగుదేశం నాయ కులు చినబాబు , మునిశేఖర్ , రామ్మూర్తి రాయల్ , సుధాకర్ రెడ్డి తదితరులతో కలిసి పులిగోరు మాట్లాడుతూ. కేతం జయచంద్ర రెడ్డి ఛైర్మన్ అయ్యాక .. ఆ బ్యాంకు ఉద్యోగులు భయపడి ఇంటికి పరిమితమవుతున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు .. సొంత పనులకు బ్యాంకు సిబ్బందిని వాడుకోవడం తప్పని హితవు పలికారు.. తన హయా ంలో నేపాల్ కు చెందిన తమ బ్యాంక్ వాచ్మెన్ చనిపోయారని .. ఆనాడు ఈ వాచ్మెన్ కుమారుడు గణేష్ కు వాచ్మెన్ పనిని అప్పజెప్పామని , ఇతనిని నేడు కేతం జయ చంద్రారెడ్డి ఆయన సొంత పనులకు వాడుకుంటూ. ఒక రోజు ఆలస్యమైనందుకు గణేష్ ను విచక్షణారహితంగా కొట్టడం ను ఖండించారు.

శంకర కుటుంబానికి రూ.3 లక్షల రూపాయలు పంపిణీ

విశాలాంధ్ర - కార్వేటి నగరం : టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు నెలల క్రితం కార్వేటి నగరంలో కార్యక్రమం నిర్వహణకు విచ్చేయ సందర్భంగా ఫ్లెక్సీలు కడుతూ ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తో మరణించిన గోపిశెట్టిపల్లి దళిత వాడికి చెందిన శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా మృతుని తండ్రికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు 3లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందించారు. విజయవాడలోనే మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన జీడి నెల్లూరు ఇంచార్జ్ భీమినేనిచిట్టిబాబునాయుడు పార్టీ పరిసరికలు సురేంద్ర యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు చెంగల్ రాయయాదవ్ ప్రధానకార్యదర్శిరాజేందర్‌రెడ్డి,జిల్లాయువత కార్యనిర్ణమి కార్యదర్శి బీగాల రమేష్, చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం నేతకు నివాళి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తిరూరల్: శ్రీకాళహస్తి మండలం రామలింగాపురం గ్రామంలో మృతి చెందిన ఖాజామియా భౌతిక కాయానికి రాచగున్నేరి మాజీ సర్పంచ్, సంఘ సేవకులు బొల్లినేని జగన్నాథం నాయుడు శుక్రవారం నివాళులు అర్పించారు. ఖాజామియా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈయన వెంట టీడీపీ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

పెద్దకనపర్తిలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పెద్దకనపర్తిలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. పెద్దకనపర్తిలో గెరటయ్య అనే వ్యక్తికి మలేరియా పాజిటివ్ రావడంతో తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వెళ్లి పరిశీలించారు. గెరటయ్య ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పెద్దకనపర్తిలో ఫీవర్ సర్వే నిర్వహించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ద్రావకాలు పిచికారీ చేశారు. వైద్యశిబిరం నిర్వహించి 50మందికి పైగా వైద్య సేవలు అందించారు. 40మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధి కారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, పీహెచ్ ఎన్ శాంతకుమారి, ,సబ్ యూనిట్ ఆఫీసర్ శివరాం, ఏఎన్ఎం సురేఖ, ఎంఎల్ హెచ్ పీ దివ్య తదితరులు పాల్గొన్నారు.

గోశాల సిబ్బందికి శిక్షణ



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ అంజూరి శ్రీనివాసులు ఆదేశాల మేరకు గోశాలలో పనిచేస్తున్న సిబ్బందిని తిరుపతిలోని టీ.టీ.డీ వారి ఎస్వీ గోసంరక్షణ శాలకు తీసుకెళ్లి శిక్షణ ఇప్పించడం జరిగిందని శ్రీకాళహస్తి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.వి.శ్రీకాంత్ బాబు, గోశాల ఇంచార్జ్ రాజశేఖర్ తెలిపారు. సిబ్బందిలో నైపుణ్యత, అంకిత భావం పెంపొందించడం కోసం ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. టీటీడీ గోశాల ఏ.డి డాక్టర్ సుమన్ కుమార్ గోశాలలో అమలవుతున్న దిన చర్యలను, పశువులదాణా,నీటివసతి,పరిశుభ్రత, పాల ఉత్పత్తి, పశు ఆరోగ్యం పశుగ్రాసం, తదితర అంశాల గురించి వివరించారు.

అగ్గిపెట్టె ఇవ్వలేదని కొట్టి చంపాడు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : బీడీ తాగేందుకు అగ్గిపెట్టె ఇవ్వలేదని వృద్ధున్ని ఓ యువకుడు రాయితో కొట్టి చం పాడని వెస్ట్ డిఎస్పి నరసప్ప తెలిపారు. స్థానిక ఎస్వీయూ క్యాంపస్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ రాత్రి తిరుపతి చంద్రగిరి మెయిన్ రోడ్ లోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ బస్సు సెంటర్ వద్ద 70 సంవత్సరాల వయసు గల ఓ వృద్ధుడు హత్య చేయబడ్డాడని తెలిపారు. ఇందిరానగర్‌కు చెందిన చలపతి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు పై దర్యాప్తు చేపట్టామన్నారు. మృతుడు జేబులో ఉన్న విస్టింగ్ కార్డు ద్వారా అతని కుమార్తె జీవన రాని ని సంప్రదించామన్నారు. మృతుడు విజయవాడకు చెందిన రేపాకుల లక్ష్మణ రావు(70)గా గుర్తించామన్నారు. ఇంటిలో భారీతో గొడవపడి ఇల్లు వదిలి తిరుపతికి వచ్చి భిక్షాటన చేసుకొని జీవిస్తున్నాడని వెల్లడించారు. మృతి చెందిన ప్రాంతం సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించి, హత్యచేసి నముద్దాయి అనంతపురం జిల్లా గుంతకల్లు శ్రీలంక కాలనీ మిల్లు ఏరియా కు చెందిన ఆర్ముగ మణిరత్నం (34)గా గుర్తించామని తెలిపారు. నిందితున్ని ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు సమీపంలో అనుమానాస్పదరితుల తిరుగుతుండగా పోలీసులు అదుపులో తీసుకున్నారన్నారు. పెద్దల సమక్షంలో జరిపిన పోలీసు విచారణలో నిందితుడు నేరము అంగీకరించారని వెల్లడించారు. ఈనెల 15వ తేదీ రాత్రి బస్ స్టాప్ వద్ద ఉన్న మృతుడు లక్ష్మణరావు నిందితుడు ఆర్ముగం మునిరత్నం బీడీ తాగేందుకు అగ్గిపెట్టె అడిగాడు. మృతుడు అగ్గి పెట్టె ఇవ్వకపోగా బూతులు తిట్టడంతో కోపోద్రోద్దుడైన మునిరత్నం పక్కనే ఉన్న రాయిని తీసుకొని లక్ష్మీనారాయణ తలపై మోదీ హత్యచేశాడని, రక్తపు మరకలు అంటిన తన షర్టును అక్కడే కాల్చేసి పారిపోయినట్లు అంగీకరించాడు. దీంతో నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేసులు సేదించిన పోలీసులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో సీఐ రవీంద్రానాథ్, ఎస్సై అనిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంఘమిత్రల పనితీరు మెరుగుపరుచుకోవాలి:ఎపిడి రవి

విశాలాంధ్ర -వెదురుకుప్పం: వెలుగు కార్యాలయం పరిధిలో పనిచేసే సంఘమిత్రలు పనితీరు మెరుగుపరుచుకోవాలని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రవి అన్నారు.శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో సంఘమిత్రల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల బ్యాంక్ రుణాలతో పాటు ఇతర లోన్ ల రికవరీ చేయడంలో వెనుకబడి ఉన్నారని అన్నారు.తిరిగి చెల్లించాల్సిన డబ్బులు వెంటనే చెల్లించే విధంగా చూడాలన్నారు. సంఘ మిత్రలు సక్రమంగా పనిచెయ్యకపోతే చర్యలు వుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐబి డిఎం వెంకటేష్,బిఐ ఎపియం నాగేశ్వర్ రావు,స్థానిక ఎపియం కవిత,సిసీ లు దేవపుత్ర, కళావతి, సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు సుజాత,డిల్లెమ్మ,నవనీతమ్మ, సంఘమిత్రలు పాల్గొన్నారు.

విజ్ఞానగిరి బాధితులకు న్యాయం చేస్తాం

-అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: విజ్ఞానగిరి బాధితులకు న్యాయం చేస్తామని ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు ఆదేశాల మేరకు శుక్రవారం రెవిన్యూ, పురపాలక, దేవదాయశాఖ సిబ్బంది విజ్ఞానగిరి వద్ద ఆక్రమ ణలు పరిశీలించారు. కొంతమంది ఆలయ, రెవిన్యూ, పురపాలక స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించారు. ఇందులో కొందరికి రెవిన్యూ అధికారులు అనుభవ ధృవీకరణ పత్రాలు ఇచ్చినట్లు తేలింది. ఇలాంటి వారికి వేరే చోట ఇంటి స్థలాలు ఇస్తామని ధర్మకర్తల మండలి అధ్య క్షులు అంజూరు తారక శ్రీనివాసులు హామీఇచ్చారు.ఆలయఅభివృద్ధికిసహకరించాలనిఆయనకోరారు.ఇందుకుస్థానికులుఅంగీకరించినట్లు కూడా ఆయన తెలిపారు. ఈ సర్వేలో పురపాలక కమిషనరు బాలాజీ నాయక్, రెవిన్యూ ఇన్స్పెక్టరు అనిల్, సర్వేయరు హరి, ఆలయ సూప రింటెండెంటు విజయసారథి, డీఈ మురళీధర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఏఈ పవన్, వేణు, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటల రైతులతో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - వి.కోట: ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి తోటల రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సదస్సులో రైతులతో మామిడి పూత మరియు పిందె దశలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో శాస్త్ర వేత్త డాక్టర్ రామయ్య , ప్రొఫెసర్, హెడ్ కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ అనంత రాజు పేట ,జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ మధుసూదన్ రెడ్డి , జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు భరత్ , ఉద్యాన అధికారి లక్ష్మీ ప్రసూన, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, మండలం లోని అభ్యుదయ రైతులు పాల్గొన్నా రు.మామిడి లో పూత దశ మొదలుకాబోతున్న తరుణంలో పూత దశలో చేపట్టవలసిన సస్యరక్షణ పై శాస్త్రవేత్త రైతులకు అవగాహ న కల్పించారు. అనంతరం .మామిడి లో పూ మొగ్గలు తొందరగా మరియు ఒకేసారి పూత రావడానికి 13:0:45(మల్టీ - కె)10 గ్రాములు /లీ - మరియు బోరాన్ 1.5 గ్రా/లీ నీటికి కలిపి డిసెంబర్ రెండవ వారంలో పిచికారి చేయాలని సూచించారు. తేనేమంచు పురుగుల నివారణకు మోనో క్రోటో ఫాస్ 1.5 మి.లీ లేదా ఇమిడా క్లో ప్రిడ్ 0.4 మి.లీ , లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి అని సూచించారు. బూడిద తెగులు నివారణకు సల్ఫర్ 3గ్రా లేదా హెక్సాకోన జోల్ 2 మి. లీ , లీటర్ నీటికి కలిపి పిచకారీ చేయాలని సూచించారు.

డ్రమ్ సీడర్‌తో అధిక దిగుబడులు సాధ్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం: డ్రమ్ సీడర్ అధిక దిగుబడులు సాధించ వచ్చని మండల వ్యవసాయ అధికారిణి హేమలత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నూరు గ్రామంలోని రైతు ప్రసాద్ పొలంలో డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తండం జరిగింది. ఈ సందర్భం గా ఏఈ మాట్లాడుతూ డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తనం విత్తడానికి ప్రధాన పొలాన్ని రెండు సార్లు దుఖి చేసుకుని, నీటిని మొత్తం తీసువేసి బాగా చదును చేసుకోవాలన్నారు. వరి విత్తనాన్ని 24 గంటల గోనుసంచెలో కట్టి 12నుంచి 16 గంటల పాటు నీడలో ఆరబెట్టాలని సూచించారు. డ్రమ్ సీడర్లో విత్తనాన్ని ముప్పావు వంతు సమానంగా వేసుకుని డ్రమ్ సీడర్తో విత్తాలని పేర్కొన్నారు. విత్తిన మూడు నుంచి నాలుగు రోజుల పాటు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని చెప్పారు. విత్తనం కొద్దిగా మొకల వచ్చేలా చూసుకోవాలని తెలిపారు. ఇలాంటి డ్రమ్ సీడర్ పద్ధతిని పాటించినట్లయితే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవాలు: గాయత్రి, హేమాద్రి, మునిక్రిష్ణ రైతులు పాల్గొన్నారు. డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తనం విత్తుతున్న వ్యవసాయ అధికారులు.

వ్యాయామ విద్యా పితామహుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- కార్వేటినగరం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్వేటినగరంలో వ్యాయామ విద్యా అధ్యయన శాఖ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాయామ విద్యా పితామహుడు హెచ్. సి. బక్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమములో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్. పి. వేంకటేశన్ పూజారి మాట్లాడుతూ భావి భారత పౌరులు శారీరక, మానసిక ఆరోగ్యాలను అభి వృధి చేసుకోవాలంటే వ్యాయామ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలని, విద్యార్థులకు సూచన చేశారు. వ్యాయామ విద్య అధ్యాపకులు జోగి ప్రసాద్ మాట్లాడుతూ హెచ్. సి. బక్ గారి జన్మ దినాన్నే జాతీయ వ్యాయామ విద్యా ఉపాధ్యాయ దినోత్సవం గా పరిగణించడం అనందదా యక మని పేర్కొన్నారు .విజ్ఞానంతో కూడిన భౌతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ చక్కని ఆరో గ్యకర జీవితాన్ని పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ధనంజయ రెడ్డి, విష్ణుప్రియ, రాజశేఖర్ ఇతర బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఏసుప్రభు జన్మదిన సందర్భంగా చీమకుర్తిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారనీ ఆంధ్రప్రదేశ్ విషెస్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ తెలి పారు. గురువారం చీమకుర్తి టౌన్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ మరియు ఏపీ యునైటెడ్ పాస్టర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఒంగోలు లో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ విషెస్ కౌన్సిల్ ఛైర్మ న్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ , గౌరవ అతిధులుగా సుప్రీంకోర్టు అడ్వకేట్ వరప్రసాద్ ప్రత్యేక ఆహ్వానతులుగా బద్రీనాథ్ విచ్చేశారు .ఈ సందర్భంగా ముఖ్య అతిధులు ఎలమంచిలి ప్రవీణ్ వర్తమానం ఇస్తూ యేసు పుట్టుక గురించి ఆయన పంచిన ప్రేమ గురించి వివరించారు. క్రైస్తవులందరూ ఏసుక్రీస్తు వలే జీవించాలని సాక్ష్యం ఇవ్వాలని కోరారు .ఈ సందర్భంగా 500 మంది పాస్టర్స్ కి మరియు 500 మంది పాస్టర్ మనకి నూతన వస్త్రాల్ని పంపిణీ చేశారు .అనంత 60 కేజీల క్రిస్మస్ కేక్ ని కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు .ఈ సందర్భంగా సుప్రీం కోర్ట్ అడ్వకేట్ వరప్రసాద్ మాట్లాడుతూ తన అన్యాయ సలహాలు సూచనలు క్రైస్తవ సమాజానికి ఎప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. బద్రి నాయుడు మాట్లాడుతూ బాప్టిస్ట్ చర్చ్ లోనే గ్రామానికి స్థలాన్ని వితరణ ఇవ్వడమే కాకుండా స్లాబ్ మొత్తానికి కావాల్సిన సిమెంట్ ని అందించారు .ఈ కార్యక్రమాన్ని రెవరెండ్ బిషప్ శా మ్యూల్ పాల్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్ బాలరాజు బిషప్ పాపఫ్ ,బిషప్ నవీన్ కుమార్ బిషప్ రిషిశామ్యూల్ ,, బిషప్ మొండితోకసుధీర్ ,బిషప్ కెనడిడ, బిషప్నరసింహారావు తదితులు పాల్గొన్నారు .

హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర -ఎస్ఆర్ పురం: ద్విచక్ర వాహనదారులందరూ ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఎస్సై షేక్షావలి అన్నారు. శ్రీ రంగరాజపురం మండలం పిల్లారి కుప్పం క్రాస్ వద్ద వాహన దారులను రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఒక వాహన దారుడు హెల్మెట్ ధరించి , హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం ఎక్కువ ప్రమాదాలు హెల్మె ట్ ధరించకపోవడం వల్లే యువకులు ప్రాణాలు కోల్పోతు న్నారని,లైసెన్స్ ఉంటేనేవా హనం నడపాలని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు ఫైన్ వేశారు.



శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ సమీర్‌శర్మ

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారిని శుక్రవారం ప్రాతఃకాల సమయంలో సేవించి దర్శించుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ దంపతులు. టిటిడి అధికారులు వీరికి సంప్రదాయ బద్ధంగా స్వాగతంపలికిదర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఈఓ ఎవి.ధర్మారెడ్డి ఈ సందర్భంగా సమీర్ శర్మ దంపతులకు శ్రీవారి తీర్థప్రసాదాలు, క్యాలెండర్ ను అందజేశారు.

చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: ఆంధ్ర తమిళనాడు ఆరాధ్య దైవమైన శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని శుక్రవారం తెల్లవారుజామున ఇస్రో చైర్మన్ యస్.సోమనాథన్ పి యస్ యల్ వి సి - 54 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలునిర్వహించారు.వారినీ ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదములు అందజేసి వేదపండితులచే ఆశీర్వచనము అందజేశారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ శనివారం ఉదయం 11.56 నిమిషాలకు శ్రీహరికోట నుండి పీఎస్ఎల్వీ సి 54 రాకెట్ను ప్రయోగించి నున్నట్లు తెలిపారు. డిసెంబర్లో ఎస్ఎస్ఎల్వి రాకెట్ను ప్రయోగించ నున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమములో ఇస్రో ఛైర్మన్ వెంట గ్రూప్ డైరెక్టర్ గోపి కృష్ణ, విక్టర్ జోసఫ్, ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ్ళ చంద్ర శేఖర్ రెడ్డి,కర్లపూడి సురేష్ బాబు, ఓలేటి బాల సత్యనారాయణ, శ్రీమతి పెనుబేటీ మారేమ్మ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆత్మీయుడు మధు...

- ప్రెస్ క్లబ్‌లో మధుకుమార్‌కి నివాళులు...

విశాలాంధ్ర - తిరుపతి : సీనియర్ జర్నలిస్ట్ పొదలకూరు మధు కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి.. జర్నలిస్టుల మధ్య శుక్రవారం సంతాప సభను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష , కార్యదర్శులు జోగిరెడ్డి భాస్కర్ రెడ్డి , బాలచంద్రలు మాట్లాడుతూ ... మధు కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని , అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ సభ్యుల తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.. సీనియర్ జర్నలిస్టులు నగేష్ , మాట్లాడుతూ .. మధు కుమార్ ఏదైనా నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండి , దాన్ని సాధించే వరకు వదలడని కొనియాడారు.. అనంతరం ప్రెస్ క్లబ్ మాజీ సెక్రటరీ గిరిబాబు , మాజీ కోశాధికారి ఎం శివ శంకరయ్య లు మాట్లాడుతూ.. వార్త , ఆంధ్రజ్యోతి తదితర పేపర్లలో పనిచేసిన మధు అందరికీ ఆత్మీయుడని కొనియాడారు.. ఈ సంతాప సభలో సీనియర్ జర్నలిస్టులు రామచంద్ర రెడ్డి , శ్రీనివాస చారి , మునిరాజా,రమేష్,మురళి,రామకృష్ణారెడ్డి,గురువారెడ్డి తదితరులతోపాటు ప్రెస్‌క్లబ్‌సభ్యులుప్రింట్‌అండ్‌ఎలక్ట్రానిక్‌మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆటోస్టాండ్‌కు స్థలం కేటాయించాలి

- డిపిఓ,సర్పంచ్‌లను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర - చంద్రగిరి : చంద్రగిరిలో గత 25 సంవత్సరాలుగా టవర్ క్లాక్ వద్ద మూలస్థాన ఎల్లమ్మ ఆటో స్టాండ్ ను నడుపుతున్నారని. ప్రస్తుతం బస్ షెల్టర్ నిర్మాణంతో ఆటోలు నిలుపు కునేందుకు స్థలం లేకుండా పోతుందని .జిల్లా పంచాయతీ అధికారి ఆదం రాజశేఖర్‌రెడ్డి .చంద్రగిరిపంచాయతీసర్పంచ్. రూపాలను చంద్రగిరి పంచాయతీ కార్యాలయంలో ఆటో యూనియన్ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించినట్లు.ఏఐటీయూసీచంద్రగిరి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు చంద్రశే ఖర్ రెడ్డి తెలిపారుఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి ఆదంరాజశేఖర్ రెడ్డి సర్పంచ్ ముదిగుప్పం రూప పంచాయతీ కార్యదర్శి మహేశ్వ రయ్యలు మాట్లాడుతూ కచ్చితంగా ఆటో కార్మికులకు న్యాయం చేస్తామని. అన్ని ఆటోలు పెట్టుకోవడానికి స్థలం కేటాయించ లేకపోయినా కొన్ని ఆటో లు పెట్టి ఆటో స్టాండ్ ను నడు పుకో వడానికి కచ్చితంగా అవ కాశం కల్పి స్తామని. అది చంద్రగిరి లో ఉన్న ప్రజలకు ఎంతో అవసరమని కచ్చితంగా అందుకు ఇటు ఆటో కార్మి కులు అటు వ్యాపారం చేసుకు ంటున్న హకర్స్ సహకరించాలని అందుకు పం చాయతీ వైపు నుండి పూర్తి సహాయ సహకా రాలు అందిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మూలస్థా నంఎల్లమ్మఆటోస్టాండ్‌యూని యన్ అధ్యక్షులు రవిచంద్రన్.యూనియన్‌నాయకులుబాలకిషోర్ .రాజేంద్ర. రామ కృష్ణ. చాంద్ బాషా. కృష్ణయ్య .మణికంఠ. మధు .చాంద్ బాషా. మరి యు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం- కేసునమోదు...

విశాలాంధ్ర : యర్రవారిపాళ్యం : భాకరాపేట నాగపట్ల డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చక్రపాణి తమ సిబ్బందితో తోళ్ల గుట్ట ప్రదేశం లో కూంబింగ్ చేపట్టారు.చెట్ల పొదల్లో దాచి ఉంచిన 12ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.ఎర్రచందనం స్వాధీనం చేసుకున్న ప్రదేశంలో స్మగ్లర్ల కోసం జల్లెడ పట్టారు.స్మగ్లర్లఆచూకీ దొరక్క పోవడంతో దుంగలను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేశారు. 12 ఎర్రచందనం దుంగల విలువ సుమారు రెండు లక్షలయాభై వేలు ఉంటుందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దత్తాత్రేయ తెలిపారు. ఈ దాడుల్లో చక్రపాణి, రెడ్డెప్ప రెడ్డి.రవి.బేస్ క్యాంప్ .ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

విశాలాంధ్ర -ఓజిలి: మండలంలోని కర్ర బల్లువోలు గ్రామానికి చెందిన తీట్ల గోపి కుమారుడు నవదీప్ రోడ్డు ప్రమాదంలో శుక్రవారం మృతి చెందాడు. స్వీకరించిన వివరాల ప్రకారం విద్యార్థి నవదీప్ చిల్లమానుచేను జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. రోజు వారు లాగానే శుక్రవారం కూడా సైకిల్ మీద ఇంటి దగ్గర నుండి బయలు దేరాడు అదే స్కూలుకు స్కూల్ విద్యార్థులను తీసుకు వస్తున్న ఆటో ముందు పోతున్నాడంతో ఆటో ఎనుక భాగమున పట్టుకొని సైకిల్ మీద పోతునడం గా ప్రమాదం చెత్తు సైకిల్ అదుపు తప్పడంతో కింద పడిపోయిన నవదీప్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అందుబాటులో ఉన్న నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే నవదీప్ చనిపోయినట్లు ఓజిలి పోలీసులు తెలియజేశారు. మృతదేహానికి పోస్టుమార్టం చేసినట్లు కూడా పోలీసులు తెలియజేశారు . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

స్వర్ణరథంపై మెరిసిన సిరులతల్లి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 4.20 గంటల నుండి ఆలయ మాడ వీధుల్లో ఈ ఉత్సవం జరిగింది .కాంతులీనుతున్న స్వర్ణ రథంపై శ్రీ పద్మావతి అమ్మవారు విశేష స్వర్ణ, వజ్రాభరణాలను ధరించి భక్తులకు కనువిందు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని స్వర్ణరథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, రాములు,జేఈవో వీరబ్రహ్మం దంపతులు విఎస్వోలు బాల్ రెడ్డి, మనోహర్, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, ఏఈవో ప్రభాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు బాబు స్వామి, అర్జిత ఇన్స్పెక్టర్ దాము పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో సమీర్ శర్మ



విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సమీర్ శర్మ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న శ్రీ సమీర్ శర్మకు టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు సంప్రదా యబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు.దర్శనానంతరంఅమ్మవారితీర్థప్రసాదాలుఅందజేశారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్డీవో శ్రీ కనక నరసా రెడ్డి , ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఏఈవో శ్రీ ప్రభాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ దాము, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శిని కలసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మను చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆలయ ముఖ ద్వారం వద్దకు చేరుకున్న వీరికి టీటీడి జేఈఓవీరబ్రహ్మం, డిప్యూటీ ఈఓ లోకనాథం, ఏ ఈఓ ప్రభాకర్‌రెడ్డి,తిరుపతిఆర్డీఓకనకనరసారెడ్డిలుసాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికిదర్శనఏర్పాట్లుచేశారు. దర్శనానంతరంవేద పండితుల ఆశీర్వ చనం చేయగా జేఈఓ వీరబ్రహ్మం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన సమీర్ శర్మను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా వీసీ హరికృష్ణలు ఘనంగా సత్కరించారు.

క్యారమ్స్ క్రీడలతో మేధోశక్తి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : క్యారమ్స్ లాంటి క్రీడలతో మేధోశక్తి పెరుగుతుందని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు అన్నారు. గూడూరు పట్టణంలోని పీఆర్ క్లబ్ లో శుక్రవారం ఇంటర్ స్టేట్ క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంటర్ స్టేట్ క్యారమ్స్ టోర్నమెంట్ ను గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు, డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆయన క్యారమ్స్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడలను ప్రోత్సహిస్తూ ఈ స్థాయిలో టోర్నమెంట్లు నిర్వహిస్తున్న పీఆర్ క్లబ్ సభ్యులను అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, పిఆర్ క్లబ్ అధ్యక్షుడు కోడూరు మీరా రెడ్డి, మధు రెడ్డి, పెటేటి వెంకటేశ్వర్లు, డాక్టర్ రోహిణి, సత్యనారాయణ శ్రీనివాసులు, సురేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవనానికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : సమాజంలో ప్రజల జీవనానికి విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలో పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి డీఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్, హాస్పిటల్ రోడ్డు, బాలాజీ నగర్ సెంటర్ ప్రాంతాల్లో డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రాత్రి సమయాల్లో మద్యం, వైట్ నర్ సేవించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమాచారంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సిఐలు వెంకటేశ్వరరావు, దశరధ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్ల పంపిణీ

విశాలాంధ్ర-వెంకటగిరి: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వెంకటగిరి ఇన్నర్ వీల్ క్లబ్ వారి ఆధ్వర్యంలోనిన్న వెంకటగిరి రోటరీ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ శ్రీ.బి.కె ప్రసాద్" నివాసం లో వెంకటగిరి పట్టణంలోని ఇద్దరు దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇన్నర్‌వీల్‌క్లబ్ ప్రధానకార్యదర్శి శ్రీమతి.బద్రి మాధవి మాట్లాడు తూబాలాయపల్లి మండలానికి చెందిన ఇరువురి దివ్యాంగుల విన్నపం మేరకు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని.ఇన్నర్ వీల్‌క్లబ్ తరపున 2వీల్ చైర్ లను ఈరోజు వారికి అందజేయడం జరిగిందని తెలిపారు .వీల్ చైర్లుఈ ఇరువురి దివ్యాంగుల జీవనానికి ఎంతో తోడ్పడుతాయని ఆమె అన్నారు. ఇలాంటి దివ్యాంగులకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీమతి.బద్రి మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా వెంకటగిరి ఇన్నర్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి. ధనలక్ష్మి, కోశాధికారి శ్రీమతి. మల్లమ్మ, వెంకటగిరి రోటరీక్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ మరియు ప్రభుత్వ విశ్వదయ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ శ్రీ.బి.కె ప్రసాద్, ప్రస్తుత రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ విశ్వదయ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్. వెంకటసుబ్బయ్య, బాలాయపల్లి మండల బిజెపి మహిళామోర్చాఅధ్యక్షురాలు శ్రీమతి. ప్రశాంతి రాజు, బాలాయపల్లి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రాజు, వెంకటగిరి దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి యూసుఫ్, ఇద్దరు దివ్యాంగులు పాల్గొన్నారు.

రైతులకు సున్నా వడ్డీ రుణం: వ్యవసాయశాఖ అధికారిఖాదర్‌బాషా

విశాలాంధ్ర - ఎర్రవారిపాలెం : మండలంలోని అన్ని పంచాయతీలలో కొనసాగిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సున్నా వడ్డీ రుణాలు అందిస్తు న్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఖాదర్బాషా తన కార్యాలయంలో తెలి పారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఖాదర్ బాషా మాట్లాడుతూ వ్యవసాయ రైతులు ఖరీఫ్ పంట కొనసాగించిన వారు 2021 సంవత్స రంలో ఈ క్రాప్ నమోదు చేసుకుని లక్ష రూపాయలు పంట రుణాలు తీసుకున్న రైతులు, తీసుకున్న లక్ష రూపాయలు సకాలంలో చెల్లించిన రైతులకు సున్నా వడ్డీ రాయితీ ఈనెల 29వ తారీఖున వారి ఖాతాలో జమ చేయపడుతుందన్నారు ఈ క్రాప్‌లో ఏ పంటైతే ఖరీఫ్ లో నమోదు చేసుకొని ఉంటారో.. వారికి మాత్రమే ఈ సదవకాశం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రాలలో సబ్సిడీ ఎరువులు రైతులకుఅందుబాటులోఉన్నాయన్నారు, తప్పనిసరిగా వ్యవసాయ శాఖఅధికారులుసూచనలతోకొత్తవంగడాలుఉపయోగించాలన్నారు.

మృతిచెందిన కార్మికునికి రూ. 50లక్షల పరిహారం ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం మంగళపూరు పంచాయతీలో ఉన్న కలర్ షైన్ ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మికుడు సలీం కుటుంబానికి 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలర్ షైన్ కంపెనీ యాజమాన్యం నిబంధనలను తుంగలో తొక్కి కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన సలీం అనే 30 ఏళ్ల యువకుడు మూడు రోజుల క్రితం ఫ్యాక్టరీలో పనిచేస్తూ చనిపోతే గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని తరలించేశారన్నారు. కనీసం ఆ ఫ్యాక్టరీకి వైద్యుడు కూడా లేడన్నారు. అత్యవసర సమయాలలో కార్మికులు ప్రమాదానికి గురైతే గూడూరు, తిరుపతి ఆసుపత్రులకు తరలించేందుకు అంబులెన్స్ కూడా లేదన్నారు. ఇన్సాఫ్ సమితి రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ షేక్. జమాలుల్లా మాట్లాడుతూ ఫ్యాక్టరీ స్థాపించి ఐదేళ్లయినా సీఎస్ఆర్ నిధులు చెల్లించడం లేదన్నారు. స్థానికులకు పదిశాతం కూడా ఆ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలంటే ఆ కంపెనీ యాజమాన్యానికి లెక్కేలేదన్నారు. బీజేపీ నేతలు మాకు మద్దతుగా ఉన్నారని, ఇష్టమొచ్చిన వారికి చెప్పుకోండని నిర్లక్ష్యంగా సమాధాన మిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతి చెందిన సలీం కుటుంబానికి 50 లక్షల రూపాయల పరిహారం అందించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటీ చంద్రయ్య, ఇన్సాఫ్ సమితి గూడూరు డివిజన్ అధ్యక్షులు ఎండీ. అన్వర్ బాష, పట్టణాధ్యక్షులు షేక్. చాన్ బాష తదితరులు పాల్గొన్నారు.

కలర్ షైన్‌లో మృతిచెందిన కార్మికునికి న్యాయంచేయాలి: ఎన్‌ఎంఆర్పీఎస్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం మంగళపూరు పంచాయతీలో ఉన్న కలర్ షైన్ ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మికుడు సలీం కుటుంబానికి 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని నవ్యాంధ్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదూరు రత్నం, సభ్యులు శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలర్ షైన్ కంపెనీ నిబంధనలు పాటించడం లేదన్నారు. ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన సలీం అనే యువకుడు మూడు రోజుల క్రితం ఫ్యాక్టరీలో పనిచేస్తూ చనిపోతే ఎవరికీ తెలియకుండా మృతదేహాన్ని తరలించేశారన్నారు. సీఎస్ఆర్ నిధులు సైతం ఆ కంపెనీ ఐదేళ్లుగా చెల్లించడం లేదన్నారు. స్థానికులకు ఆ కంపెనీలో ఉద్యోగ అవకా శాలు కల్పించలేదన్నారు.గతంలో ఈ కంపెనీపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.మృతి చెందిన సలీం కుటుం బానికి 50 లక్షల రూపాయల పరిహారం అందించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పారిభాస్కర్, రమణయ్య, ఎన్‌ఎంఆర్పీఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మేకలచిన్నయ్య కుటుంబానికి 5లక్షలు ఆర్థికసహాయం

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సులూరుపేట నియోజకవర్గంలోని కోటపోలురు గ్రామంలోని ఎస్టీ కాలనీకి చెందిన మేకల చిన్నయ్య కుటుంబానికి సీఎం జగన్మోహన్ రెడ్డి సహాయ నిధి నుంచి ఐదు లక్షల రూపాయలను శుక్రవారం ఎంపీపీ కార్యాలయం నందు ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి చేతుల మీదగా మృతుడు మేకల చిన్నయ్య భార్య సుభాషినికి ఐదు లక్షల రూపాయలు నగదు బ్యాంకులో డిపార్ట్ చేసిన పాస్ పుస్తకాన్ని అందజేశారు ఈ సందర్భంగా అల్లూరు అనిల్ రెడ్డి మాట్లాడుతూ కోట పోలూరు గ్రామానికి చెందిన మేకల చిన్నయ్య జూన్ 2021 సంవత్సరంలో కరెంట్ షాక్ తో మృతి చెందారని అతన్ని కుటుంబాన్ని ఆదుకోవాలని తమ నాయకుడు సులూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకే ఈ మేకల చిన్నయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేతల ప్రభుత్వం మని పేద బడుగు బలహీన వర్గాలను ఆదు కునేందుకు తమ నాయకులు ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముం దుంటారని తెలిపారు. అవినీతి కి తావులేని ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు. అనంతరం అనిల్ రెడ్డి అభిమానులు, కోట పోలూరు సర్పంచ్ అరుణ సెలవా పూలమాలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఏఈ సురేష్ బాబు, వైసీపీ నాయకులు మోహన్ రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీధర్ రెడ్డి ,హర్ష, రాజశేఖర్ ,వీరాస్వామి ,మన్యం ముతేరి సర్పంచ్ రాజా తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో నేదురుమల్లి అభిమానుల సంబరాలు

విశాలాంధ్ర-వెంకటగిరి : తిరుపతి జిల్లా, వైసిపి పార్టీ నూతన అధ్యక్షుడిగా విద్యాసంస్థల అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ (క్యాబినెట్ హోదా) చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మో హన్ రెడ్డి నియమించడం పట్ల వెంకటగిరి నియోజకవర్గ కేంద్రంలో నేదురుమల్లి అభిమానులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యక ర్తలు భారీగా తరలివచ్చి బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టి వైయస్ జగన్ నాయకత్వం వర్ధిల్లాలి ! నేదురుమల్లి నాయకత్వం వర్ధిల్లాలి ! అంటూ నినాదాలు చేసి, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయ కురువృద్ధుడు చెలికం శంకర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మానాయకుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వ్యక్తిత్వాన్ని పార్టీ కోసం పనిచేసే అంకితభావాన్ని,ఏపీకమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ గా ఆయన చేస్తున్న కృషిని గుర్తించి.ఆయన కుటుంబం వెంకటగిరి నియోజకవర్గ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని. తిరుపతి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీ.నేదురు మల్లి సరి అయిన సమయంలో సరి అయిన కీలకపదవిఇచ్చినముఖ్యమంత్రివైఎస్.జగన్మోహన్‌రెడ్డికిమేమంతాకృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

మతి స్థిమితం లేని మహిళను కాపాడిన కార్తిక్

విశాలాంధ్ర - రేణిగుంట : మతి స్థిమితం లేని మహిళను ఏఐటీయూసీ నాయకుడు కార్తిక్ చేరదీసి ఆదరించి వారి కుటుంబానికి అప్పగించిన సంఘటన రేణిగుంట లో చోటు చేసుకుంది. రేణిగుంట మండలం కుర్రకాలువ గ్రామంలో శుక్రవారం చందనను వారి కుటుంబానికి అప్పగించారు. కార్తిక్ తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వివాహిత చందన మతి స్థిమితం లేక ఇంటి నుంచి తప్పిపోయి రేణిగుంటకు చేరుకుందని తెలిపారు. కుర్రకాలువలో ఆమె తిరుగుతుండగా ఆకతాయిలు ఎడిపిస్తూ ఉన్నారని తెలిపారు. చందనను చేరదీసి పోలీసులకు వివలాలు తెలిపి ఆమెను సురక్షిత ప్రాంతానికి తరలించామని తెలిపారు. రెండు రోజుల అనంతరం చందన చిరునామాను తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు తెలియ జేసామని తెలిపారు. కుటుంబ సభ్యులు రేణిగుంట కు వచ్చి ఆమెను ఇంటికి తీసుకెళ్లారని తెలిపారు. కుటుంబ సభ్యులు కార్తిక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

వెంకటగిరిలో వైసిపి శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా, వైసిపి పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థల అధినేత. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క మ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్) చైర్మన్. నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులుగాముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి నియమించడం పట్ల వెంకటగిరి నియోజకవర్గ కేంద్రంలో నేదురుమల్లి అభిమానులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టి వైయస్ జగన్ నాయకత్వం వర్ధిల్లాలి నేదురుమల్లి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసి, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయ కురువృద్ధుడు .చెలికం శంకర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి మా నాయకుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వ్యక్తిత్వాన్ని.పార్టీ కోసం పనిచేసే అంకితభావాన్ని, ఏపీ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ గా ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఆయన కుటుంబం వెంకటగిరి నియోజకవర్గ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తిరుపతి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా .నేదురు మల్లి సరి అయిన సమయంలో. సరి అయిన కీలక పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి మేమంతా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. నేదురుమల్లి గారు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూవిలువలతో కూడిన రాజకీయాలు నడుపుతారనితిరుపతి జిల్లా అధ్యక్షుడిగానేదు రుమల్లి గారు తిరుపతి జిల్లాలోని, 7 నియోజకవర్గాలలోని వైసీపీ శ్రేణులను సమన్వయం చేసి, తనదైన శైలిలో రాబోయే 2024 శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లోతిరుపతి జిల్లాలోని 7 నియోజకవర్గాలలో వైసీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తతం.

ఆధార్ క్యాంపును పరిశీలించిన కౌన్సిలర్

విశాలాంధ్ర- వెంకటగిరి: 12 వ సచివాలయంలో జరుగుతున్న ఆధార్ క్యాంప్ కార్యకమం ని 23 వ వార్డు కౌన్సిలర్ శ్రీ ఆటంబాకం శ్రీనివాసులు పరశీలించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ చైల్డ్ ఆధార్ ఉన్న వారు మరియ థంబ్ ప్రింట్ పడని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగిం చుకోవాలని పాతకోట సచివాలయం నందు ఆధార్ క్యాంప్ జరుగుతుందని మీ మీ క్లస్టర్ లోని వారందరికీ తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ పిల్లి గోపి గారు, వారు ఎడ్యుకేషన్ సెక్రటరీ మరియు ఆధార్ కార్డ్ క్యాంప్ ఆపరేటర్ అనిల్ నాయుడు గారు, వెల్ఫేర్ సెక్రటరి షాలిని గారు. మరియు 23 వ వార్డు వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల యూనియన్ బలోపేతం కావాలి

సిఐటియు తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి తంజావూరు మురళి

విశాలాంధ్ర-కోట: ఆటో డ్రైవర్ల యూనియన్ బలోపేతం కావాలని ఆటో డ్రైవర్ యూనియన్ తిరుపతి నగరప్రధానకార్యదర్శి,రాష్ట్ర కమిటీ మెంబర్ తంజావూరు మురళి పిలుపునిచ్చారు. కోటలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శుక్రవారం ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో డిసెంబరు నాలుగో తేదీ జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు.కేంద్రంలో మోడీ పరిపాలనలో అత్యధికంగా పెట్రోలు,డీజర్ ధరలను పెంచడం వలన సుమారు 5 లక్షల కోట్ల రూపాయలును పన్నుల రూపంలో వసూలు చేశారని దీంతో ఆటోలను నడపలేక ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదనవ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల. వెంకటేశ్వర్లు, కోట మండల సీఐటీయూ గౌరవాధ్యక్షులు కర్లపూడి రమణయ్య,ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు నాగభూషణం, రామచంద్రయ్య,భాషా,తదితరులు పాల్గొన్నారు.

అద్వాన పరిస్థితిలో చంద్రగిరి ఆర్టీసీ బస్టాండ్

ముందు బాబులకు అడ్డాగా మారిన బస్టాండ్ - పట్టించుకోని పోలీసులు ఆర్టీసీ అధికారులు

విశాలాంధ్ర -చంద్రగిరి: చంద్రగిరి బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా మారింది. బస్టాండ్కు బస్సులు రాకపోవడంతో బస్టాండ్ ను పట్టించుకునే వారి లేకుండా పోయింది. మందుబాబులకు అడ్డాగా మారింది. మహిళలు బస్టాండ్లో ఒంటరిగా పోవాలంటే ఇబ్బందిగా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి బస్టాండ్ ను 2008లో అప్పటి మంత్రి గల్లా అరుణకుమారి, రెడ్డివారి చెంగారెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, అప్పటి టీటీడీ చైర్మన్ ఆది కేశవులు నాయుడు ఎంతో ఉన్నత ఆశయంతో ప్రారంభించారు. చంద్రగిరి నుంచి అన్ని పట్టణాలకు బస్ సర్వీసులు ఏర్పాటు చేసే విధంగా అప్పటి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అయితే ఆర్టీసీ అధికారులు అన్ని పట్టణాలకు వెళ్లే బస్సులు మాట పక్కన ఉంచితే.. చంద్రగిరి దారిలో వెళ్లే పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ సర్వీసులు బస్టాండ్ లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోలేదు. కనీసం పల్లె వెలుగు బస్సులు కూడా రాకపోవడంతో బస్టాండ్ ప్రాంతం నిర్మానుషంగా మారింది. తిరుపతి చంద్రగిరి రోడ్డు మరమ్మతుల్లో ఉండడంతో ఎవరు సర్వీసులు కూడా వచ్చేవి కావు. దీంతో బస్టాండు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. మందుబాబులకు ఆవాసంగా మారింది. బస్టాండ్ పరిస్థితిని పట్టించుకునే నాధుడే లేడు. మందుబాబులు బస్టాండ్ లో విచ్చలవిడిగా తమ కార్యకలా పాలకు పాల్పడుతున్న పోలీసులు గాని ఆర్టీసీ అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ప్రయాణికులు అటు వైపు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. గతంలో ఎక్కడ ఒక కంట్రోలర్ స్థాయి అధికారి ఉండేవాడు. ఇప్పుడు అధికారులే లేదు. ఒకటి అర టౌన్ సర్వీస్ మాత్రమే బస్టాండ్‌కు చుట్టం చూపుగా వస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ లో మార్పులు తీసు కొచ్చి అన్ని బస్ సర్వీసులు బస్టాండ్ కి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. దీనిపై అధికారులు ప్రజాప్రతినిధులు ఎంతవరకు స్పందిస్తారు వేచి చూడాలి మరి.